క్రైమ్ కథ

ప్యాకెట్ నుంచి త్రిబుల్ ఫైవ్ సిగరెట్టు తీసి నోట్లో వుంచుకుని లైటర్‌తో వెలిగించుకున్నాడు సుబ్బరాజు. వాచీ చూసుకున్నాడు.

సాయంకాలం అయిదూ అయిదయింది. క్లబ్బులో జనం తక్కువగా వున్నారు.

సిగరెట్ దమ్ములు రెండు బలంగా పీల్చి కనుబొమలు ముడివేశాడు. అయిదుంపావుకి రావాలి ఆనందంగాడు. పది నిముషాలు ముందే వుంటానని ప్రగల్భాలు పలికాడు. మరో రెండు నిముషాల వరకూ కూడా అతగాడు వచ్చే సూచనలు కనిపించడం లేదు. అంటే వాడు ముందే చెప్పినట్టు అయిదుంపావుకే తగలడతాడు కాబోలు.

ఈ రోజయినా వ్యవహారం ఒక కొలిక్కి వస్తుందా?

రావచ్చు.

తాను సరిగ్గానే సూచించాడు రామ్మూర్తికి. ఎంతవరకూ తన ప్రపోజల్ నచ్చిందో తెలియదు.

సిగరెట్ పీల్చుతూనే ఆలోచనల్లోకి జారిపోయాడు సుబ్బరాజు.

ఉమ్మడి వ్యాపారం వద్దని మొత్తుకుంటూనే వుంది సుశీల. సుబ్బరాజే వినలేదు. ఒక మాదిరి పౌల్ట్రీ వ్యాపారం వుండేది రామ్మూర్తికి. అతడి పౌల్ట్రీ వ్యాపారం అమ్మేస్తే కొనాలని వుండేది సుబ్బరాజుకి.

వాస్తు ప్రకారం పౌల్ట్రీ ఫారం మంచి లొకాలిటీలో వుంది. దానికో అయిదారు లక్షలు పెట్టుబడి పెడితే సిటీలోనే నెంబర్ వన్ అయిపోతుంది.

# రివాల్వర్ షాట్

— ఎమ్.వి.వి. సత్యనారాయణ



రామ్మూర్తి దగ్గర పెట్టుబడి నిండుకుంది.

"మనకెందుకండీ కోళ్ల వ్యాపారం? ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ పెట్టుకుందాం. కోళ్లు చచ్చిపోతాయని బెంగ వుంటుంది. వీటికి ఆ ప్రమాదం లేదు" అంది సుశీల.

ఆడదాని మాట బిజినెస్‌లో ఎవడు వినమన్నాడు.

సుబ్బరాజు టై అప్ అయ్యాడు. రామ్మూర్తి కూడా మంచివాడు. ఎదగాలని నిత్యం తహతహలాడే మనిషి. సుబ్బరాజు కలిసే వరకూ అతడికి చెయ్యి సాగక కోళ్ల సంఖ్య పెంచుకోలేకపోయాడు. కొత్త షెడ్లు దించుకోలేకపోయాడు.

అంతా బాగానే నడుస్తోంది అనుకునేటప్పటికి గంబోర వ్యాధి విజృంభించింది. దీనికి తోడు బిజినెస్‌లో నాలుగు లక్షల రూపాయలు కనపడకుండా పోయాయి. డబ్బు టర్నోవర్ అంతా వాళ్లిద్దరి మధ్యే జరుగుతుంది. ఎలా పోయింది డబ్బు?

రామ్మూర్తి తన పార్టనర్ సుబ్బరాజు మీద ఎగిరిపడ్డాడు.

"నువ్వు పెట్టిన పెట్టుబడి ఈ రకంగా లాక్కోవడం ఏం బాగుండలేదు" అన్నాడు రామ్మూర్తి.

"అంటే డబ్బు దొంగతనం జరిగినట్టూ, కారణం నేనే అన్నట్టూ నిర్ణయించేశావన్న మాట!" అన్నాడు సుబ్బరాజు.

"ఇంకెవడొస్తాడు?" అరిచాడు రామ్మూర్తి.

"పిచ్చిగా మాట్లాడక. గట్టిగా అరిచి నా సహనాన్ని పరీక్షించకు.."

"సో - చెప్పు ... మధ్య ఎవడొస్తాడు?"

"నీ ఫ్రెండ్ ఆనందం..."

"వాడా?" నోరావులించాడు రామ్మూర్తి.

"అదిగో చూశావా ఎంత ఆశ్చర్యపోతున్నావో. వాడే ఎత్తుకుపోయి వుండొచ్చు..."

"ఏం మాట్లాడుతున్నావు నువ్వు..." అతడికి మాటలు చాల్లేదు. విపరీతమైన అసహనం అతడ్ని వూపేస్తోంది."

"చూశావా! నాకంటే నీకు ఆనందంగాడే ఎక్కువైపోయాడు."

"మధ్యలో వాడిగోల ఎందుకు?"

"ఎందుకా! నీ అంత స్వేచ్ఛగా వాడు కూడా మన బిజినెస్‌లో వేలు పెడుతున్నాడు కాబట్టి..."

రామ్మూర్తికి అతడి లాజిక్ అర్థం కాలేదు. ఆనందం కేవలం స్నేహితుడిగా మాత్రమే వ్యవహరిస్తున్నాడు తప్ప. ఆర్థిక విషయాల్లో అతడి జోక్యం వుండదు. కావాలని సుబ్బరాజు అడ్డదిడ్డంగా వాదిస్తున్నాడు.

ఆ రోజుతో మొదలై గొడవ అటు దరిమిలా చిలికి చిలికి గాలివానలా తయారైంది.


అయిదు లక్షలు ఇచ్చుకొని రెండో పార్టనర్ని బయటకి పంపేయాలని సుబ్బరాజు తీర్మానించాడు. ఇప్పుడా తీర్మానం రామ్మూర్తికి చెప్పి అతడి అభిప్రాయం గాని, అంగీకారం గానీ తెలుసుకోవాలి.

ఆనందంకోసం సుబ్బరాజు చూసేది అందుకే. రామ్మూర్తి ఎదుట ఈ అభిప్రాయం చెబితే అతడెలా రియాక్ట్ అవుతాడో తెలియదు. రామ్మూర్తి పాయింట్ త్రీ ఎయిట్ కాలిబర్ రివాల్వర్‌తో తిరగడం కూడా సుబ్బరాజుకి తెలుసు.

సుబ్బరాజు కూడా రివాల్వర్‌కి అప్లయ్ చేశాడు గాని ఇంకా లైసెన్స్ మంజూరు కాలేదు.

సుబ్బరాజు తిరిగి వాచీ చూసుకున్నాడు.

అయిదుంపావయింది. వాడు చెప్పిన సమయం కూడా దాటిపోయింది. ఆనందం గాడు అడ్రస్ లేడు.



ఏ పైం పోయాడు రాస్కెల్! తనకి టైమ్ సెన్స్ వున్నదని వాడికి బాగా తెలుసు. వాడికి మధ్యవర్తిత్వాలు నెరపడం తప్ప పనేం లేదు.

టైం గడవడం లేదు. సిగరెట్‌మీద సిగరెట్ కాల్చుకుంటూ కూర్చున్నాడు

కానీ వుపయోగం లేకుండా పోయింది. ఆనందం మీద మండుకు పోతోంది. టైం నెమ్మదిగా ఆరుదాటింది. ఆరూ రెండు నిముషాలకు సుబ్బరాజు వులిక్కిపడ్డాడు.

కొంపతీసి రాస్కెల్ గాడు -

వూహూఁ! ఈ సమయంలో సాధ్యం కాకపోవచ్చు.

సుబ్బరాజుకు కొత్త ఆలోచన రాగానే ఇక అక్కడ ఆగలేకపోయాడు. క్లబ్బులోంచి బయటకి కదిలి మోటారుసైకిల్ ఎక్కి బయలుదేరాడు.

అంతకు గంటముందు -

సుశీల అతడ్ని ప్రేమగా చూసింది.

"చెప్పు. ఎందుకు అర్జంటుగా రమ్మన్నావు. మీ ఆయన్ని కలుసుకోవాలి..." అన్నాడతను.

షర్టు బటన్స్ విప్పి అతడి ఛాతీమీది వెంట్రుకలు పెదిమలతో అందుకుంది సుశీల.


ఆమె భుజాలు పట్టుకున్నాడతను. ఆమె ఇక తట్టుకోలేక అతడ్ని బలంగా కౌగలించుకుంది. అతడుకూడా ఆమెని కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు. అతడ్ని డబుల్‌కాట్ మీదకి నెట్టి అతడి మీద పడింది. అతడు ఇక నిగ్రహించుకోలేకపోయాడు.

పావుగంట తరువాత అతడు దుస్తుల్లో దూరాడు.

"అప్పుడేనా..." సుశీల గారాలు పోయింది, అతడి ఒడిలో తలపెడుతూ.

ఆమె చుబుకం పట్టి ఎత్తి తన మొహం ఆమె మొహానికి ఆనించి, "వూహూఁ! అప్పుడే ఎక్కడికెళ్తాను, నా ప్రాణాలు అందుకోకుండా..." అన్నాడు.

"ఇంకా ఏం కావాలో చెప్పు -



నా సర్వస్వం నీకే అందించాక - "

"థాంక్యూ ... ఇంట్లో డబ్బుందా?"

"డబ్బా ... ఎంత కావాలి?"

"మీ ఆయన రెండురోజుల్లో పాతికవేలు అందిస్తాడనుకో... కాని ఈలోగా బండి నడవాలి కదూ."

"సెటిల్ చేసుకున్నారా పార్టనర్స్ ఇద్దరూనూ-"

"మరి-"

"గుడ్. ఆ రామ్మూర్తి గాడితో ఎందుకో చెప్పు."

ఆశ్చర్యంగా చూశాడతను. రామ్మూర్తి అంటే సుశీలకెందుకు కోపం? తమ పరిచయానికి ముందు ఆమెకూ రామ్మూర్తికి మధ్య వ్యవహారం నడిచిందేమో! ఏమో! ఒక కట్టుబాటు దాటిన ఆడదాన్ని ఎంతవరకూ నమ్మవచ్చు!

అతడి మీదనుంచి కదిలి అలమారలోంచి అరచేతిలో పట్టే కార్డ్ అందుకుంది.

"ఏ.టి.ఎం. కార్డ్. డ్రా చేసుకో-"

"ఎంత తీసుకోను?"

"నీ ఇష్టం డార్లింగ్."

"థాంక్యూ! ఎంత వుంటుంది?" అడిగి, ఏ టి ఎం కార్డు భద్రపరిచాడు ఆనందం.

"వెయ్యి వుంటుంది."

"నీక్కొంత వుంచుతాన్లే."

"నీ ఇష్టం..." అతడ్ని మళ్లీ మీదకి లాక్కుంది.

ఆమెతో పరవశత్వం నటిస్తూనే అతడు వాచీ చూసుకున్నాడు. అయిదుంపావు అయింది. వెళ్లాలని తొందరగా వుంది. కానీ జిడ్డు వదిలిపెట్టడం లేదు. ఇక్కడనుంచి ఆటో పట్టుకుని బయలుదేరడానికి పావు గంట పడుతుంది.

ఈసారి అరగంట తరువాత వదిలిపెట్టింది సుశీల.

అతడు ఇంట్లోంచి బయటపడటం, సుబ్బరాజు మోటారుసైకిల్ ఆరోడ్డు మలుపు తిరగడం ఒకేసారి సంభవించాయి.

మోటారు సైకిల్ కిళ్లీ కొట్టు చాటుకి తప్పుకుంది.

సుశీల ఇంట్లోంచి బయటపడిన అతగాడు పాంటు జేబుల్లో రెండు చేతులు వుంచుకుని హుషారుగా నడుస్తున్నాడు. రోడ్డుమీద కొంత దూరం నడిచి ఆగి నిలబడ్డాడు.

సుబ్బరాజు తన వైపు నిప్పులు కక్కుతూ చూడటం అతనికి తెలియదు.



## అభిమానమంటే అదీ!

'మైం మాధురీదీక్షిత్ బన్‌నా చాహతీ హూం' చిత్రంతో తనకు మాధురి మీదున్న అభిమానమెంతో ప్రదర్శిద్దామని, ఇటీవల అంతరామాలి, రాజస్థాన్‌లోని ఓ మారుమూల గ్రామానికి వెళ్లి, డాన్స్ ప్రోగ్రామ్ ఇచ్చింది. 'తేజాబ్' చిత్రంలోని "ఏక్ దో తీన్..." పాట రికార్డు ప్రారంభం కాగానే, అంతర కన్నా ముందు అక్కడి ఓ అమ్మాయి చటుక్కున వేదిక మీదికొచ్చేసి అచ్చంగా మాధురిలాగే డాన్స్ చేయటం ప్రారంభించిందట. తెల్లబోయిన అంతర అలాగుండిపోతే, సదరు సుందరి డాన్సు ముగించేసింది. తక్షణం ఆ అమ్మాయిని కావలించేసుకుని తన ప్రశంసను తెలిపిందట అంతర. ఆ మారుమూల గ్రామంలో అంతటి అభిమానా? అని అంతర ఆశ్చర్యపోయిందట. మరదే మాధురి ఫానంటే!

***

రామ్మూర్తి అసహనంగా కదుల్తున్నాడు. రాత్రి పదవుతోంది కాని సుబ్బరాజు, ఆనందం ఇద్దరి జాడ లేదు. ఫోన్ కాల్ లేదు. సమాచారం లేదు.

"పౌల్ట్రీ ఫారంలో మాట్లాడుకుందాం." అన్నాడు సుబ్బరాజు.

"ఏం మాట్లాడుకుందాం?" అడిగేడు రామ్మూర్తి.

"ఆనందం నీతో మాట్లాడుతాడు. వాడిమాటే రుచి కదూ నీకు..." సుబ్బరాజు మాట్లాడుతూ పెదిమలు వంకర తిప్పాడు.

రామ్మూర్తి గుండె రగిలిపోతోంది.

నిన్నగాక మొన్న పార్టనర్‌షిప్ కలిశాడు. లక్షలకు లక్షలు నొక్కేశాడు. తనకి డిక్టేషన్ ఇస్తున్నాడు. ఆనందంగాడు తన మనిషని చెప్పి లక్షలు పోయిన వ్యవహారం వాడిమీద నెట్టేశాడు. ఇప్పుడు ఆనందంగాడ్ని మధ్యవర్తిత్వానికి నిర్ణయిస్తున్నాడు.

'సుబ్బరాజూ! ఎంతకైనా తెగించిన వాడివిరా నా కొడకా!' పళ్లుగిట్ట కరిచాడు రామ్మూర్తి.

ఒక్కోసారి సుబ్బరాజుని తల్చుకుంటే జాలేస్తుంది. అతడి భార్య సుశీల కొత్తలో తన వెంటపడాలని చూసింది. ఎందుకలా చేసిందో తనకే అర్థం కాలేదు. సుశీలతో చాటు మాటు ప్రణయం సాగించినా అదెంత కాలం సాగుతుందో అనుమానమే కదూ!

అయినా తనకి అతడి భార్యమీద ఆసక్తి దేనికి?

మరో అరగంట గడిచాక దూరంనుండి మోటార్ సైకిల్ చప్పుడు వినిపించింది.

అమ్మయ్య. సుబ్బరాజు వస్తున్నాడు. ఆనందంను వెంట తీసుకొస్తాడు. "ఏం మాట్లాడతాడో చూద్దాం!" గొణుక్కున్నాడు రామ్మూర్తి.

బైక్ పౌల్ట్రీ వద్ద ఆగింది.

నాలుగుషెడ్లు, ఒక ప్రక్క ఒకే అంతస్థు వున్న మేడ - మేడపై గదుల్లో ఒకటి డ్రాయింగ్ రూం లాగా ఏర్పాటు చేసుకున్నారు భాగస్తులు. ఇప్పుడా డ్రాయింగ్ రూములోనే కూర్చున్నాడు రామ్మూర్తి. సుబ్బరాజు, ఆనందం తిన్నగా ఆ గదిలోకే వచ్చారు.

రామ్మూర్తి వాళ్లవైపు మందహాసం విసిరాడు.

"ఆలస్యమైపోయింది. ఈ ఆనందానికి ఒక వ్యవహారం కాదు కదా!" అని, సుబ్బరాజు కూడా మందహాసం విసిరాడు.

రామ్మూర్తి అదో రకంగా నవ్వి, "వ్యవహారం విషయంలో టైమ్ సెన్స్ పాటిస్తావు కదా! రెండు గంటలు ఆలస్యం చేస్తావా?" అన్నాడు.

సోఫాలో కూలబడ్డాడు ఆనందం.

డ్రాయింగ్ రూం పరిశీలనగా చూస్తో వాళ్లిద్దరి హావభావాలు, సంభాషణ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు ఆనందం.

తనకి తెలియని డ్రాయింగ్ రూం కాదు. అయినా నటించడం తప్పనిసరి.

గది అందంగా వుంటుంది. గోడలకు ఆకుపచ్చ రంగు. అటొకటి ఇటొకటి పోస్టర్స్ అంటించారు. నాలుగు సోఫాలు, వాటికి

మధ్యలో కుర్చీలు, కుర్చీల కివతల టీపాయ్, నేలమీద చింతపిక్క రంగులో మెత్తటి తివాచీ, ఒక ప్రక్క కప్‌బోర్డ్, కప్‌బోర్డ్‌లో ఆడియో క్యాసెట్స్. క్రింది అరలో వారపత్రికల దొంతర. వాటి ప్రక్క టూ ఇన్ వన్.

ఆనందం నెమ్మదిగా కదిలి వారపత్రిక ఒకటి అందుకున్నాడు. తిరిగి సోఫాలో వెనక్కి జరిగి పత్రిక తిరగేస్తున్నాడు.

"ఒరేయ్... ఏమిట్రా నువ్వు చేస్తున్న పని..." అరిచాడు రామ్మూర్తి.

ఆనందం త్ర్ళుళ్లిపడ్డాడు.

"గుడ్‌విల్ పదిహేను లక్షలు అడుగుతావా?" తీవ్రంగా అడిగేడు సుబ్బరాజు.

"మరి... అయిదారు లక్షలిచ్చి కొట్టేద్దామనుకుంటున్నావా వ్యాపారం? అటు వ్యాపారంలో సొమ్ము కొట్టేసి, ఇటు పెట్టుబడి కొట్టేసి - అంటే ఈ రామ్మూర్తి నీ కళ్లకెలా కనిపిస్తున్నాడు?" అరిచాడు రామ్మూర్తి.

"అక్కడికి ఆగుతారా..." ఆనందం కూడా అరిచాడు. రామ్మూర్తి అరుపుకి గుండెల్లో పుట్టిన దడ ఇంకా తగ్గలేదు.

"వూ... చెప్పు." అన్నాడు సుబ్బరాజు.

"వాడేం చెబుతాడు. డబ్బు వాడివల్లే పోయిందని అన్నావు కదూ! ఇంకా ఏ మొహం పెట్టుకుని వాడ్ని మధ్యవర్తిగా తెచ్చావు?" అన్నాడు రామ్మూర్తి.

"దొంగోడికే తాళం చెవులు ఇవ్వాలి..."

"చివరికి నన్ను దొంగవెధవ క్రింద జమకట్టారన్న మాట ఇద్దరూను."

"మధ్యలో నీ గోలేంటెహే... ఇద్దరూ కలిసి తేల్చండి - నాకెంత ఇచ్చి పంపాలో, రామ్మూర్తికైతే ఎంతివ్వాలో..."

"ఏమిటి తేల్చేది? మధ్యలో వచ్చినవాడు మధ్యలోనే పోతాడు. బిజినెస్‌లో అయిదు లక్షలు కొట్టేశావ్ కదూ. నువ్వు పెట్టిన పెట్టుబడి తీసేసుకున్నావన్నమాట. ఇంకా ఏంటిరోయ్ తేల్చేది..."

సుబ్బరాజు ఖిన్నుడైపోయాడు.

తనకి దొంగతనం అంటగడతాడా! తనని బిజినెస్ లోంచి పొమ్మంటాడా! తన ఆరోపణ తనకే తిప్పి కొడతాడా!

సుబ్బరాజు ఆనందం మొహంలోకి చూశాడు.

రాస్కెల్‌గాడు! వులుకూ పలుకూ లేకుండా కూర్చున్నాడు. మధ్యవర్తిగా గౌరవించి వాడ్ని తీసుకొచ్చిందెందుకు?

"ఈ సంగతి తేల్చడానికే సెటిల్‌మెంట్ చేసుకుందామని నువ్వు అనగానే ఒప్పుకున్నాను." పాయింట్ త్రీ ఎయిట్ కాలిబర్ రివాల్వర్ తీశాడు రామ్మూర్తి.

"పూర్తిగా అర్థమయింది నువ్వేమిటో -" గుటక వేశాడు సుబ్బరాజు.

"గుడ్..."

ఆనందానికి మిడిగుడ్లు పడ్డాయి. వ్యవహారం ఇంత సులువుగా క్లయిమాక్స్‌కి చేరుకుంటుందని అతడూహించలేదు.

"ఇద్దర్నీ కాల్చేస్తారా?" అన్నాడు ఆనందం చివరకి.

"డౌటా?" సేఫ్టీ క్యాచ్ ముందుకి నెట్టాడు రామ్మూర్తి.

చేసేదేముంది? సుబ్బరాజు, ఆనందం సోఫాలోంచి లేచారు.

బైటికొచ్చాక అన్నాడు సుబ్బరాజు,

"మనం ఈ సంగతి సర్కిల్ ఇనస్పెక్టర్ సూరికి చెప్పవలసి వుంటుంది."

"ఎందుకు?" మళ్లీ గుడ్లు మిటకరించాడు ఆనందం.

"సూరి నాకు మంచి స్నేహితుడు. చెప్పడం మంచిది..." అన్నాడు సాలోచనగా.

***

ఉదయం పదిగంటలయింది.

పౌల్ట్రీ ఫారం షెడ్డు ప్రక్కన నిలబడ్డాడు ఆనందం. సుబ్బరాజు అతడికి మరీ మరీ చెప్పాడు. ఫారం బిల్డింగ్‌లో వున్న రామ్మూర్తిని కనిపెట్టమని.

"ఎందుకని?" అడిగాడు ఆనందం, బైక్ దిగుతూ.

రామ్మూర్తి ఎవరి దగ్గరో పదిలక్షలు అడ్వాన్స్ తీసుకుని షెడ్స్ బేరం పెట్టాడట. ఆ డబ్బుతో వ్రడాం౦ఎ౦ చాలని చూస్తున్నాడట. అందుకే షెడ్స్‌కి పనివాళ్లు రాకుండానూ కొత్త బర్డ్స్ రాకుండానూ జాగ్రత్త పడ్డాడట. అందువల్ల అయిదు నిముషాలకోసారి భవనంలోకి వెళ్లి రామ్మూర్తి కదలికలు పసిగట్టమని చెప్పాడు.

చెప్పి రెండు నిమిషాలయింది సుబ్బరాజు వెళ్లి. సరిగ్గా ఏడు నిముషాల్లో సూరిని వెంట పెట్టుకుని వస్తాడట. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూరి తన జేబులో వున్నట్టే మాట్లాడతాడు. వాళ్లు వచ్చేముందు తనోసారి వెళ్లి రామ్మూర్తి ఏం చేస్తున్నాడో చూసి రావాలి.

"ఇదంతా ఎందుకు?" అడగాలనుకున్నాడు ఆనందం.

కాని అతని నోటికి సుబ్బరాజు తాళం వేశాడు.

"ఓరి నీ యవ్వ, నాపెళ్లాంతో రొమాన్స్ చేస్తున్నావొరేయ్ - నేను చిన్న పని చెబితే అంత బరువై పోయిందా!"

ఎప్పటిలానే గుడ్లు మిటకరించాడు ఆనందం.

సుబ్బరాజుకి తన సంగతి తెలుసునని అనుకోలేదు. తెలిసినా ఇంత బహిరంగంగా అనడం ఆశ్చర్యం.

"లాగించరా, నాకెటూ శక్తి లేదు." అన్నాడు సుబ్బరాజు.

ఆనందం తిరిగి గుడ్లు మిటకరించేలోగా

**(గడి-నుడి 30వ పేజీ తరువాయి)**

కరి చారుమతి, పొత్తూరి గజలక్ష్మి, రెంటాల సుబ్బలక్ష్మి, తాడేపల్లి వెంకటరత్నమ్మ (విజయవాడ), వనమా శ్రీనివాసకుమార్ (నూజివీడు), టి. సుమతి (పెనమలూరు), సి.హెచ్. సత్యవతి (గుడివాడ), తోకల నారాయణరావు (కాజా), వంతం ఉమామహేశ్వరరావు (గెద్దనాపల్లి), జి. సూరయ్య, గెడ్డం వెంకన్న (వీరవరం), టి. సీతాదేవి, తాడి రంగారావు (రాజమండ్రి), అప్పన సత్యవెంకట కృష్ణారావు (ధవళేశ్వరం), ఆకొండి శారదాదేవి (అమలాపురం), కుంటుముక్కల శ్రీనివాసరావు, డా॥ పాలంకి సవిత, ప్రభావతి, కె. అరుణా ప్రకాశ్ (కాకినాడ), చక్రవర్తుల దుర్గాప్రసాద్ (యానాం), అల్లు రామునాయుడు, వేదుల లావణ్య, కె.వి. సుభద్ర, కె. లీల (విశాఖపట్నం), గొన్నాబత్తుల నరసింహారావు (కశింకోట), తాత వెంకటరావు, జయంతి రామచంద్రరావు (విజయనగరం), పక్కి చక్రవర్తి (గరివిడి), కె.జి. జయరామిరెడ్డి, జి. జయచంద్రగుప్త, ఓరుగంటి మురళీధర్, డా॥ శివభూషణం, (కర్నూలు), కరణం సుబ్రమణ్యం నాయుడు (నంద్యాల), శ్రీనివాసరావు సొంపాళె (ఎమ్మిగనూరు), మాడుగుల శశికళామోహన్ (గోరంట్ల), ఎ.టి. గాయత్రీదేవి (అనంతపూర్), యం. తిరుపాలమ్మ (గుంతకల్), కణుగుల వెంకటరావు (శ్రీకాకుళం), పురిజాల సుధాకర్ (నరసన్నపేట), ఇంజేటి శ్రీవత్సవకుమార్ (మదనపల్లె), వి. ఆర్. లలిత (పలమనేరు), డి. మురుగారెడ్డి (పాకాల), బి. జానకిరామయ్య, ఎ. శ్రీనివాసకుమార్, యనంబాక వెంకట అనిల్‌కుమార్, ఆకెళ్ల ఉషారాణి (నెల్లూరు), టి. బాలమాలతి (ఇనమడుగు), డా॥ విద్వాన్‌శివశ్రీ (కడప), పెమ్మరాజు సీతారామలక్ష్మి (బెంగుళూరు), ఆర్. శారద (కేలమంగళం), ఉడాలి భాస్కరయ్య, వి. ప్రభాదేవి, లావణ్యకుమారి, ధన్వాడ రమామణి (చెన్నై).

సుబ్బరాజు వెళ్లిపోయాడు.

ఆనందం షెడ్స్ ప్రక్కనే కదలడం మొదలుపెట్టాడు. చుట్టూ చూసుకుంటున్నాడు. తనని ఎవరైనా గమనిస్తున్నారేమోనని అనుమానంగా వుంది. మనసులో ఏదో మూల అలా జరగదని ధీమాగా కూడా వుంది.

పోర్టికోలోంచి భవనంలోపలికి నడిచాడు ఆనందం.

ఎక్కడా అలికిడి లేదు. హాల్లోంచి మెట్లెక్కి పైకి వెళ్లాడు. అక్కడా అలికిడి లేదు. రామ్మూర్తి ఏ మూలో పిస్తోలుతో కాచుకున్నాడేమో! సుబ్బరాజుకి తగలాల్సిన కోటా తనకి అందిపోవచ్చు.

నడవా మధ్యలో డ్రాయింగ్ రూం. గోడచాటున నక్కుతూ వెళ్లి డ్రాయింగ్ రూంలోకి ఓరకంట చూశాడు ఆనందం. డ్రాయింగ్ రూంలో కూడా ఎవరూ లేరేమో నిశ్శబ్దమే తాండవిస్తోంది.

మరికొంత ముందుకు కదిలాడు.

ఏమైపోయాడు రామ్మూర్తి! తనకోసం సుబ్బరాజు కోసం కత్తి నూరుతున్నాడా! చుట్టూ చూస్తూ చెవులు రిక్కించి డ్రాయింగ్ రూం గుమ్మంలో నిలబడ్డాడు.

మూలనున్న సోఫాసెట్టు మీద వెనక్కి చేరగిలబడి కూర్చున్నాడు రామ్మూర్తి. అతడి తలనుంచి రక్తం కిందికి జారుతూ భుజం మీద గూడుకట్టి ఇక అక్కడ కూడా ఆగలేక షర్టు మీదుగా సోఫాలోకి చేరి ఇంకినంతమేర ఇంకింది.

ఆనందం కళ్లు తేలేశాడు.

రామ్మూర్తి ఎడమచేతిలో రివాల్వర్. అతడిది ఎడం చేతివాటం.

రివాల్వర్ ఢాం అంది.

ఆనందం బుర్ర పనిచేయడం మానేసింది. అక్కడనుంచి వేగంగా కదలడానికి ప్రయత్నించాడు. ప్రయత్నించే కొద్దీ కాళ్లు పాతుకుపోతున్నాయి.

అప్పటికి పదీ పదవుతోంది టైం.

భవనం మెట్లెక్కుతున్నాడు సర్కిల్ ఇనస్పెక్టర్ సూరి. అతడి వెనుకే సుబ్బరాజు - ఇద్దరు కానిస్టేబుల్స్.

"రివాల్వర్ కదూ! డాం అంది. క్విక్..." సూరి వేగంగా పరిగెత్తాడు.

మరో అయిదుగంటల తరువాత -

అది ఇంటరాగేషన్ రూం. ఆనందం తల్లక్రిందులుగా గాల్లో వ్రేలాడుతున్నాడు. ఇద్దరు కానిస్టేబుల్స్ .అతడ్ని వంతుల వారీగా వుతికి వుతికి ఇక చేతులు పీకి చచ్చిపోతాడని గుండె పీకో తాత్కాలిక శాంతి ప్రకటించి ఒక మూలకెళ్లి సిగరెట్లు పీకుతున్నారు.

ఒక ప్రక్కగా వున్న బల్లమీద ఆనందం పాంటు జేబులనుంచి షర్ట్ జేబుల నుంచి తీసిన వస్తువులూ, కరెన్సీ నోట్లూ చిల్లర నాణేలూ.

రక్తం తలలో గూడు కట్టిపోకుండా వుండటానికి ఆనందం నడుం దగ్గరనుండి పైకి బాడీ లేపాలని విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.

రామ్మూర్తి ఆత్మహత్య చేసుకుంటే తననెందుకు హింసిస్తున్నారో, ఏమీ అర్థం కాలేదు. శవం చేతిలోని పిస్తోలు ఎలా పేలింది?

ఆనందానికి తిరిగి నిలువుగుడ్లు పడ్డాయి. సూరి ఎంటరయ్యాడు.

***

"మీ గ్లాసు అలాగే వుండిపోయింది! ఎత్తండి సర్కిల్ గారూ!" ముద్దగా మాట్లాడాడు సుబ్బరాజు. వణుకుతున్న చేతులతో త్రిబుల్ ఫైవ్ సిగరెట్ ముట్టించాడు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూరి చిరునవ్వు విసిరాడు. "కంపెనీకి కూర్చున్నాను తప్పితే అనుమానితులతో కలిసి తాగే అలవాటు లేదు." అంటూ సోఫాలో వెనక్కి వాలాడు.

గదిలో అన్ని ప్రక్కలా సోఫాలు. మధ్యలో కుర్చీల వరుస. గది ఎప్పటిలానే వుంది. సోఫాలో చివరిసారిగా కూర్చుండి కనిపించిన రామ్మూర్తి బాడీ మాత్రమే. ఇప్పుడు లేదు.

సుబ్బరాజు మెదడులో ట్యూబ్‌లైట్ కాస్త ఆలస్యంగా వెలిగింది.

"అనుమానితుడా... వాట్... మీరనేదేమిటి?" తల తిరుగుతోంది సుబ్బరాజుకి.

"అవును, అనుమానితుడివే..."

"ఎలా?"

"భార్య చచ్చిపోతే వెంటనే భర్తని అనుమానిస్తారు. పార్టనర్స్‌లో ఒకడు మర్డరయితే..."

"మర్డరా? అవును కదూ. అందువల్లనే ఆనందంగాడ్ని తీసుకుపోయారు కదూ.."

"ఆనందం పార్టనర్ కాదు, స్నేహితుడు. రామ్మూర్తి చచ్చిపోతే లాభపడేది అతను కాదు, నువ్వు...."

"నేనా? నేనేమైనా కట్టుకున్న పెళ్లాన్నా?"

"దగ్గర దగ్గరగా అదే మాదిరి అనుకుంటే పోలేదా?"

"భలే సంగతండీ బాబూ!"

"మీ ఇద్దరికి ఎందుకొచ్చింది గొడవ?"

సుబ్బరాజు తాగిన మైకంలో అయినా సరే డబ్బు లావాదేవీల గురించి అంతా చెప్పుకొచ్చాడు. డబ్బు మాయం కావడం మాత్రం ఆనందం వల్ల అనేది నిశ్చయంగా చెప్పాడు.

"డబ్బు ఎక్కడ్నించి పోయింది?"

"బ్యాంకులోంచి. ఆనందం అతడూ కలిసి-"

"సుబ్బరాజూ! చెవుల్లో పువ్వులు పెట్టడం ఆవుతావా?"

"అదేంటండీ సర్కిల్ గారూ! అంత మాటనేశారు..."

"మీ ఇద్దరిదీ జాయింట్ ఎక్కౌంట్. ఇద్దరిలో ఏ ఒక్క సంతకం వుండకపోతే బ్యాంకులోంచి సొమ్ము ఇవ్వరు. అలాంటిది -"

"రామ్మూర్తితో కుమ్మక్కయ్యాడండి ఆనందం."

"వ్యాపారం నష్టపెట్టుకుంటాడా రామ్మూర్తి? ఎక్కిన కొమ్మ నరుక్కుంటాడా?"

"నరుక్కుంటాడా ఏమిటి? నరుక్కున్నాడు ఆనందంగాడు చంపెయ్యలేదూ రామ్మూర్తిని."

"ఏ ఆధారంతో డిసైడ్ చేశావు?"



**అదరండీ సంగతి!**

జయాబచ్చన్, ప్రీతీజింటా కలిసి చేసిన 'కల్ హో న హో' సినిమా తాలూకు విరామసమయాల సంగతి ఇది. జయ, ప్రీతి నటనకు ముగ్ధురాలైపోయిందట. నేటికీ జయకు 'గుడ్డీ' నాటి ప్రతిభే వున్నప్పటికీ, మరో నటిని మెచ్చుకోవటం ఆమెకే చెల్లు. తమ ఇంటి నుంచి వచ్చే చేపల కూరను రోజూ ప్రీతితో పంచుకుని మరీ తినేదట కబుర్లు కలబోసుకుని. ఈ లంచ్‌లకు అతిథి సాక్షాత్తూ స్మాల్ బీ అభిషేక్ బచ్చన్. తల్లి కళ్లెదురుగా వుంటూనే ప్రీతికి వలేయటం లేదు కదా? అని జనం గుసగుసలు.

"అదేంటి సర్కిల్ గారూ! మనం వెళ్లేసరికి శవం దగ్గిర -"

"అప్పుడే మనకి బుల్లెట్ పేలిన చప్పుడు వినిపించింది. కాని ఆ బుల్లెట్‌తో రామ్మూర్తి ప్రాణం పోలేదు."

"మరి?"

"అప్పటికి ముప్ఫయ్ నిముషాలయింది అతడి ప్రాణం పోయి -"

"నో..."

"పోనీ చెప్పు సుబ్బరాజూ - రక్తం అప్పటికే ఎందుకు గడ్డ కట్టి వుంది? బుల్లెట్ పేలిన చప్పుడు విన్నాక ఇరవై సెకండ్లలోనే మనం రామ్మూర్తి కూర్చున్న సోఫా సమీపించాం. ఆ బులెట్ అతడి ప్రాణం తీసి వుంటే రక్తం అంతగా కారి మరింత వేగంగా గడ్డకట్టి వుంటుందా? టైమ్ సెన్స్ వున్న నీకు కామన్ సెన్స్ లేదు."

సుబ్బరాజు గుటకవేశాడు.

"బుల్లెట్..." అన్నాడు గ్లాసులోదంతా గుటుక్కున మింగి.

"అవును. ఆ బుల్లెట్ ఏది? ఒకటి రామ్మూర్తి తలలో ఇరుక్కుంది. రెండో బుల్లెట్ - అదే మనం విన్న బుల్లెట్ చప్పుడు, పాయింట్ త్రీ ఎయిట్ కాలిబర్ రివాల్వర్ నుంచి ఖర్చయిన రెండో బుల్లెట్ -"

"నాకెలా తెలుస్తుంది? గదిలో లేదా?"

"లేదు."

"టేప్ రికార్డర్‌లో రికార్డ్ చెయ్యడానికి కదూ పేల్చావు. ఎక్కడ పేల్చావు?"

"టేప్ రికార్డర్?"

"అవును. ఖాళీ క్యాసెట్లో బుల్లెట్ పేలిన శబ్దం రికార్డ్ చేసావు నువ్వు. నీదంతా టైమ్‌సెన్స్ కదూ! సెకండ్లతో, నిముషాలతో సహా అంతా ముందే ఫిక్స్ చెయ్యగల ఉద్దండ పిండానివి నువ్వు..."

"టేప్ రికార్డరేమిటండీ. నాకేం అర్థం కావడం లేదు."

"మొదట్లో నాక్కూడ అర్థం కాలేదు. నీ అతి తెలివితేటలతో నన్ను నిముషాల్లో బయలుదేరించావు. పిస్టల్‌తో బెదిరించినంత దూకుడుగా నన్ను బల్కింగ్ మాదిరి తీసుకొచ్చావు. ముందే చెప్పాను కదూ, నీదంతా టైమ్‌సెన్స్. క్యాసెట్‌లో రివాల్వర్ షాటు రికార్డు చేసి రికార్డర్‌లో లోడు చేసి ఆన్ చేసి కిందకొచ్చావు. ఆనందాన్ని పోర్టీ దగ్గర దింపి అయిదు నిముషాల తరువాత వెళ్లమని చెప్పావు. నలభై అయిదు నిముషాల క్యాసెట్ నిడివి మధ్యలో నువ్వు రికార్డు చేసిన రివాల్వర్ షాట్ నువ్వు కోరుకున్నట్టే ఆనందం విన్నాడు. నేనూ విన్నాను..."

సుబ్బరాజు వ్యంగ్యంగా నవ్వాడు. "ఇలాంటి కట్టు కథలతో ఎవర్ని మభ్యపెట్టగలరు?"


"నిజమే. నీ భార్యకు ఆనందానికి మధ్య అక్రమ సంబంధం లేకపోతే ఆ మాటే! అతడి దగ్గర నీ భార్యకు సంబంధించిన ఏ టి ఎం కార్డు దొరకడం, నీ భార్య, నీ మగతనం గురించి ధృవపరచడం, నీ పార్టనర్‌షిప్ వ్యాపారంలో లక్షలు అవహరించడం -"

సుబ్బరాజు మొహంలో రంగులు మారాయి.

సర్కిల్ ఇనస్పెక్టర్ సూరి లేచి చాటున పెట్టిన టూ ఇన్ ఒన్‌లోంచి ఆడియో క్యాసెట్ బయటకి తీశాడు.

సుబ్బరాజుకి మందు క్రమంగా దిగుతోంది.

"ఇంతసేపూ మాట్లాడటం నా వంతు..." అదే క్యాసెట్ టూ ఇన్



ఒన్‌లో అమర్చి ఎక్స్‌టెండెడ్ మైక్రోఫోన్ అతడి నోటి వద్ద వుంచాడు సర్కిల్ ఇనస్పెక్టర్ సూరి. "ఇక నా వంతు..." అన్నాడు.

"ఏమిటి సార్?" హీనస్వరంతో అడిగాడు సుబ్బరాజు.

"కార్యక్రమం ఎలా నిర్వర్తించాలో వివరిస్తే బాగుంటుంది." రివాల్వర్ పేలుస్తున్నట్టు అభినయించాడు సూరి.

సుబ్బరాజు గొణగడం మొదలెట్టాడు.

రామ్మూర్తి నుండి ముందే రివాల్వర్ అపహరించాడు సుబ్బరాజు. వ్యవహారం మాట్లాడాలన్నట్టు సోఫాల్లో దగ్గర దగ్గరగా ఇద్దరూ సెటిలయ్యారు. సేఫ్టీ క్యాచ్ ముందుకి నెట్టి రివాల్వర్ సోఫాలో తన వెనుక దాచాడు సుబ్బరాజు. ఉన్నట్టుండి రామ్మూర్తి ఎడమ కణతకు రివాల్వర్ గురిపెట్టాడు.

"కాల్చుతావా? నా రివాల్వర్‌తో నన్నే -" వెటకారమాడాడు రామ్మూర్తి.

"నీ రివాల్వర్ పోయిందని తెలుసా?" అడిగాడు సుబ్బరాజు.

రామ్మూర్తి చప్పున రివాల్వర్ అందుకోబోయాడు. సుబ్బరాజు తత్తరపడ్డాడు. ట్రిగ్గర్‌లో వేలు బిగుసుకుందని అర్థం చేసుకునే లోగా బుల్లెట్ బైటపడింది.

"ఆనందంకి వున్న అక్రమ సంబంధం ఇప్పుడతడ్ని కాపాడింది. అలా అని అక్రమ సంబంధం మహిమ కలదని అర్థం కాదు" లేచాడు సూరి.

సుబ్బరాజు వణుకుతున్న చేతుల్లో త్రిబుల్ ఫైవ్ అందుకోబోయాడు. అతడి ప్రయత్నం ఫలించలేదు. ■

## 'సెక్సీ' రాణి

'సాథియా, చల్‌తే చల్‌తే' చిత్రాల్లో రాణీముఖర్జీ 'గ్రేట్' అండ్ 'సెక్సీ'గా కనిపిస్తున్నదని అనుకుంటున్నారు. దాన్ని గురించి రాణి చెబుతూ, "నా స్టయిల్‌ను 'ముఝ్ సే దోస్తీ కరోగే?'తో మార్చేసుకున్నాను. నా పారితోషికాన్ని కూడా బాగా తగ్గించేసుకున్నాను. నా 'లుక్స్' తాలూకు ఘనతంతా నా డ్రెస్ డిజైనర్ మనీశ్ మల్‌హోత్రకూ, మేకప్ మాన్ మిక్కీ కాంట్రాక్టర్‌కూ చెందుతుంది. 'చల్‌తే చల్‌తే'లో వేసుకోవలసిన డ్రెసెస్ కోసం కాస్త బరువు తగ్గాను. 'కుఛ్ కుఛ్ హోతా హై'లోనే నాకూ, శారూఖ్‌కూ చక్కని కెమిస్ట్రీ కుదిరింది. దాన్నే 'చల్‌తే చల్‌తే'లోనూ ప్రయోగించాను. అంతే, ఇంకేమీ లేదు" అంటూంది హాయిగా నవ్వుతూ.